క్లుప్తంగా

ప్రతి గ్రామంలో ఉపాధి పనులు



నస్రుల్లాబాద్(బీర్కూర్): ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో భానుప్రసాద్ సిబ్బందికి సూచించారు. సోమవారం బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అక్బల్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



కామారెడ్డి అర్బన్: ముదిరాజ్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌కు ముదిరాజ్ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.రాజేశ్వర్, జిల్లా ప్రతినిధులు, న్యాయవాది గజ్జెల భిక్షపతి, బండి రాములు, తాడ్వాయి ముదిరాజ్ సంఘం నాయకులు బండ ప్రకాష్‌ను సన్మానించారు.

వేతన సవరణ కోసం సమ్మె



బాన్సువాడ : విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధన కోసం 17న చేపట్టనున్న సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. వేతన సవరణ, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ తదితర సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు పిరాజీ, లక్ష్మీనర్సయ్య, షేర్ అలీ, విష్ణుగౌడ్, బాలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



దోమకొండ: మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో సోమవారం డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్పల్లి స్వరూప, ఎంపీటీసీ సభ్యురాలు ఆసాని జ్యోతి, నాయకులు సంజీవ్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు



నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలం దామరంచ గ్రామంలో సోమవారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మల్లయోధులు పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు.

వార్షిక ప్రణాళిక విడుదల

కామారెడ్డి అర్బన్: పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పరోపకారం, దేశభక్తి, నీతి, నిజాయి



తీ, పర్యావరణం, పెద్దల పట్ల మర్యాద తదితర వాటిని నేర్పించడం కోసం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతో ఉపయోగపడుతుందని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి తాడ్వాయి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వార్షిక ప్రణాళికను సోమవారం రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సంధ్య, ఆర్గనైజింగ్ కమిషనర్ వనజ, ప్రతినిధులు వీణ, గోపాల్ పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

నిజాంసాగర్: ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందం సోమవారం నిజాంసాగర్‌లో కవాతు నిర్వహించారు. ఎంపిక చేసిన గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నట్లు బాన్సువాడ డీఎస్పీ జగన్నాథరెడ్డి తెలిపారు. మతాలకు అతీతంగా కలిసి మెలసి పండుగలు నిర్వహించుకోవాలని సూచించారు. ర్యాలీలో బాన్సువాడ రూరల్ సీఐ మురళీ, ఎస్సై నాగగోని రాజు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



లింగంపేటలో..



ఎల్లారెడ్డిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డి: బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి బీజేపీ నాయకులు సోమవారం ఎల్లారెడ్డిలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పథకాలకు సంబంధించిన కర పత్రాలను పంపిణీ చేశారు. నాయకులు దేవేందర్, బాల కిషన్, బైండ్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: మండల కేంద్రమైన లింగంపేటలో కేంద్ర పథకాల గురించి వివరించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు దత్తురాం తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మహారాజుల మురళి, నాయకులు ఉదేష్‌కుమార్, రాజు, నవీన్‌కుమార్, మోతీరాం, రాజారాం సురేష్, భానుప్రసాద్, విఠల్, వెంకటి, తల్వార్ సాయిలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా ఓబీసీలను అనచి వేస్తోందని బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పయ్యాల శంకర్ గౌడ్ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించి సర్పంచ్‌లుగా బీసీలను ఎదగ కుండా కుట్ర చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, హన్మండ్లు యాదవ్, శ్రీనివాస్, గంగాధర్, శేఖర్, భాస్కర్, కంది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన పరివర్తన ర్యాలీకి తరలిరండి

బాన్సువాడ : మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఉత్సవాల జిల్లా కమిటీ సభ్యులు పాత రాములు, సంజీవ్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అన్ని గ్రామాల్లో మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. 15న కామారెడ్డిలో జరిగే బహుజన పరివర్తన చైతన్య ర్యాలీకి అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైశయ్య, సభ్యులు సురేష్, వినోద్, నర్సింలు, మన్నే భూషన్, పోశయ్య, సాయిలు, గంగాధర్, బాల్‌రాజ్, రెడ్డి శ్రీనివాస్, ధనుంజయ్, వినోద్, సాయిలు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉత్సవాల కమిటీ సభ్యులు

విద్యకు అధిక ప్రాధాన్యత

బీబీపేట: ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులతో పాటు, విద్యకు అధిక ప్రాధాన్య ఇస్తోందని జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని తుజాల్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడిలో భాగంగా రూ. 35 లక్షల నిధులతో చేపట్టనున్న మూడు గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం రూ. 6.20 లక్షల ఉపాధి నిధులతో మరుగుదొడ్లు, ఇతర నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, ఎంపీటీసీ సుజాత, ప్రాధానోపాధ్యాయుడు వెంకటేశం పాల్గొన్నారు.



గదుల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్

ఆలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు: శ్రీసిద్ధరామేశ్వరాలయం అభివృద్ధికి మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మెతుకు సిద్ధరాములు, ధనలక్ష్మి దంపతులు రూ.51 వేల విరాళం అందజేశారు. అదేవిధంగా మండలంలోని పురాతనమైన శ్రీ లక్ష్మివెంకటేశ్వరాలయం అభివృద్ధి మన్నె దేవేందర్‌రెడ్డి రూ. 10 వేలు విరాళం ఇచ్చారు.

కరపత్రాల విడుదల

మాచారెడ్డి: మహనీయుల జయంతి వేడుకలు సంబంధించిన కరపత్రాలను సోమవారం అంబేద్కర్ యువజన సంఘం నేతలు మాచారెడ్డిలో విడుదల చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొదర్ల రామచంద్రం, అంబటి నారాయణ, మురళి, స్వామి, సతీష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

గాంధారి: వరికి సోకిన మెడవిరుపు తెగులు నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో నరేష్ రైతులకు సూచించారు. సోమవారం ఆయన గాంధారి, తిమ్మాపూర్ గ్రామాల్లో సాగు చేసిన వరి పంటను పరిశీలించారు.

మిషన్ కాకతీయతో సంవృద్ధిగా నీళ్లు

రామారెడ్డి: మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు, కుంటల్లో నీళ్లు సంవృద్ధిగా ఉన్నాయని ఎంపీపీ దశరథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కన్నాపూర్‌లో నిర్మించిన చెక్ డ్యాంను ఆయన పరిశీలించారు. ఏప్రిల్ నెలలో కూడా వాగులో నీళ్లు సంవృద్ధిగా ఉన్నాయంటే అందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సురేందర్ కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజనర్సు, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, రైతు కన్వీనర్ మహేష్, నవీన్, కిషన్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మద్నూర్: మండల కేంద్రానికి చెందిన హన్మండ్లు కుటుంబ సభ్యులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన చెక్కును సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దరాస్‌వార్ సురేశ్ అందజేశారు. ఉప సర్పంచ్ విఠల్, నాయకులు కంచిన్ హన్మండ్లు, బలరాం పాల్గొన్నారు.

నిరుపయోగంగా పశువుల నీటి తొట్టెలు



టికరం తండాలో నిరుపయోగంగా ఉన్న నీటి తొట్టె

పెద్దకొడప్‌గల్: పశువుల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్టెలు నిరుపయోగంగా ఉన్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన నీటి తొట్టెల్లో నీటిని నింపడం లేదు. కొన్ని గ్రామాల్లో నాసిరకంగా నిర్మించడంతో కొన్నాళ్లకే వాటికి నెర్రెలు వచ్చాయి. టికారాం తండా, సీతరాం తండా, లచ్చిరాం తండాలో నిర్మించిన నీటి తొట్టెలు అలంకారప్రాయంగా మారాయి. అధికారులు స్పందించి వాటికి రిపేరీ చేసి వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని పశువుల పెంపకందారులు కోరుతున్నారు.

గ్రామస్థాయిలోనే వైద్యం



ఆరోగ్య ఉపకేంద్రం పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి

పిట్లం: గ్రామస్థాయిలోనే ప్రతి ఒక్కరికి వైద్యం అందించేందుకే ప్రభుత్వం ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం పిట్లంలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రం పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, నాయకులు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, సర్పాగౌడ్, మంచి శశిధర్, సత్యం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంబిగె హన్మండ్లు పాల్గొన్నారు.

ఉపాధి పని దినాలు పెంచాలి

బాన్సువాడ : వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఏవో సువర్ణకు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు మాట్లాడుతూ ఉపాధి పని దినాలు ఏడాదికి 200 రోజులకు పెంచాలని, ఉపాధి పథకాన్ని మున్సిపాలిటీల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు ఎల్లయ్య, సాయిలు, రాములు, విఠల్, గణేష్, ఎల్లమ్మ, లక్ష్మీ, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏవో సువర్ణకు వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

సంక్షిప్తం

అగ్నిప్రమాద బాధితులకు సహాయం

భిక్కనూరు: మండల కేంద్రంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన తొత్తల మల్లయ్య కుటుంబానికి ప్రభుత్వవిప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ నేతల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, సర్పంచ్ తున్కి వేణు తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన గంగసాని స్వామిరెడ్డిని బీజేపీ నాయకులు సోమవారం సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో అర్హులైన 6 వేల మందిని సభ్యులుగా చేయడానికి కృషి చేశారని అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సింహారెడ్డి, రూపేందర్‌రెడ్డి, సంకరి విఠల్, గంగాధర్ రావు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోండి

కామారెడ్డి టౌన్: ఆస్తి పన్నుపై ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ దేవేందర్ కోరారు. ఈనెల 30వ తేదీలోగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

హోటల్ యజమానిపై కేసు నమోదు

ఎల్లారెడ్డి: మండలంలోని శివానగర్ గేట్ వద్ద హోటల్‌లో మద్యం సేవించేందుకు అనుమతించిన హోటల్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

డబుల్ ఇళ్లకు భూమి పూజ

లింగంపేట: మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్లకు సోమవారం సర్పంచ్ మమత భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే జాజాల సురేందర్ సహకారంతో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ గరీబున్నీసాబేగం, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజయ్య, ఉపసర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వన్య ప్రాణుల కోసం నీటి తొట్టెలు

మాచారెడ్డి: వన్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు అటవీ ప్రాంతంలో నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. మండలంలోని ఘన్‌పూర్ (ఎం) పంచాయతీ సభ్యులు ఎప్పటికప్పుడు తొట్టెల్లో నీటిని నింపుతున్నారు.

కాంగ్రెస్‌తోనే అందరికీ సంక్షేమ పథకాలు

లింగంపేట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. మండలంలోని పర్మళ్ల గ్రామంలో సోమవారం ఆయన పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పర్మళ్ల, పర్మళ్ల తండాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

సమాచారం..

20న జెడ్పీ సర్వసభ్య సమావేశం

కామారెడ్డి అర్బన్: జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం 20న కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్టు జెడ్పీ సీఈవో డి.సాయాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 10న నిర్వహించిన సమావేశాన్ని కోరం లేక వాయిదా వేసిన విషయం తెలిసిందే.

ఇస్సానగర్‌కు షబ్బీర్ అలీ..

బీబీపేట: మండలంలోని ఇస్సానగర్ గ్రామంలో మంగళవారం నిర్వహించనున్న కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ హాజరవుతారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరిక



ఎమ్మెల్యే సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిరూరల్: ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్ చేరుతున్నారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సదాశివనగర్ మండలంలోని వజ్జేపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గాంధారి మాజీ జెడ్పీటీసీ తానాజీరావు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

కామారెడ్డి టౌన్: మాచారెడ్డి మండలం ఇసాయిపేటలో గంగపుత్రులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు పాక రవి ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గంగపుత్రులతో కలిసి కలెక్టరేట్‌లో కార్యాలయం ఏవో రవీందర్, కామారెడ్డి డీఎస్పీ సురేష్‌లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంతన్ దేవునిపల్లి సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంగపుత్రుల సంఘం నేతలు కైరంకొండ యాదగిరి, రఘు, గోనె శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, ఇసాయిపేట్ సొసైటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



డీఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న గంగపుత్రులు

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులతో మాట్లాడుతున్న ఫైర్ ఆఫీసర్

మద్నూర్: అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని వాసవి స్కూల్‌లో సోమవారం అగ్ని ప్రమాదాలు–జాగ్రత్తలపై విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని ఇంచార్జి అగ్నిమాపక శాఖ అధికారి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తామన్నారు. అనంతరం అగ్నిమాపక శకటం పనితీరు, మంటలను ఆర్పివేసే విధానం గురించి వివరించారు.

బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్

బీబీపేట: మండలంలోని ఇస్సానగర్ గ్రామంలో బస్టాండ్ నిర్మాణానికి సోమవారం జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ భూమి పూజ చేశారు. రూ. 4.90 లక్షల జెడ్పీ నిధులతో పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మూడు నెలల్లోగా పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. అనంతరం ఆయన అదే గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, సర్పంచ్ ఉప్పునూతుల కవిత, మాజీ సర్పంచ్ రమణాగౌడ్ పాల్గొన్నారు.

పేదల ఇళ్లకు రిజిస్ట్రేషన్లు చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

కామారెడ్డి క్రైం: మున్సిపల్ పరిధిలోని నర్సన్నపల్లికి చెందిన 39 మంది నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ లబ్ధిదారుల నుంచి డీడీలు కట్టించుకుని ధృవపత్రాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయకపోవడం దారుణం అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రజావాణిలో అధికారులకు అందజేశారు.

ఆధ్యాత్మికం

■ రేపు వెంకటేశ్వరస్వామి కల్యాణం



భిక్కనూరు: మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరాలయ బ్రహ్మోత్సవం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు పబ్బ నాగరాజు, చీకోటి వెంకటేశం, బోందుగుల నాగరాజయ్య, బోందుగుల సత్యం, పబ్బ నాగార్జున్ తెలిపారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా ధ్వజారోహణం, గణపతి పూజ, హోమం, శ్రీవెంకటేశ్వర స్వామి, పద్మావతి వార్ల కల్యాణం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

■ సరస్వతి ఆలయంలో పూజలు



కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని ఇల్చిపూర్ సరస్వతి ఆలయంలో సోమవారం టేక్రియాల్‌లోని కేజీబీవీ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాత పార్శి విఠల్ పటేల్, సిద్ధా గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.



గోర్గల్‌లో గోపాల కాలువలు తీస్తున్న మహిళలు

■ వైభవంగా గోపాల కాలువలు

నిజాంసాగర్: పాండు విఠలేశ్వర సప్తాహ కార్యక్రమంలో భాగంగా సోమవారం నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామంలో గోపాల కాలువలు వైభవంగా నిర్వహించారు. ఏడు రోజుల పాటు ఆలయంలో పలువురు భక్తులు నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయ ప్రాంగణం అంతా సందడి నెలకొంది.